17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 శుక్రవారం, మార్చి 2024 పేజీలు: 08

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

## ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి

## సి విజిల్ యాప్ లో వచ్చే పిర్యాదులపై తక్షణం స్పందించాలి

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే సాధారణ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్సిసి వైలేషన్స్ జరిగినట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరూ

మిగతా 5 లో

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

## - బాధిత కుటుంబాలకు పరామర్శ-నిజం గెలవాలిలో నారా భువనేశ్వరి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమ అరెస్టుతో మనస్థాపనం చెంది మృతి చెందిన కుటుంబాలను గురు వారం కడప జిల్లాలో పర్యటనలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్లలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. పోరుమామిళ్ల పట్టణం నెంబర్ వల్లి వీధిలో సయ్యద్ ఖాజా మస్తాన్ వలి సతీమణి మహబూబ్ చాంద్, అలాగే బలిజ కోట వీధికి చెందిన మున్నెల్లి అంకమ్మ కుటుంబాలను ఆమె పరామర్శించి మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు.. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పాలనలో గంజాయి మాఫియా, మహిళల కిడ్నాప్, భూదందా, ఇసుక మాఫియా హద్దు మీరాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. ఇవన్నీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని కచ్చితంగా అమలు చేస్తారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు దాదాపు 20 లక్షల ఉద్యోగాలు తీసుకొస్తారని ఆమె హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి రానున్న ఎన్నికల్లో

మిగతా 5 లో

# గెలుపా బలుపా

## అతడే సరైనోడు

### రైల్వే కోడూరు బరిలో అతను అయితేనే గట్టి పోటీ

### ఉమ్మడి అభ్యర్థి గెలవాలంటే అతనే కీలకం

### భారీగా మద్దతు ప్రకటిస్తున్న నాయకులు

### మరి అధిష్టానం మనసులో ఏముందో

### గోల్ వేస్తారా సెల్ఫ్ గోల్ వేసుకుంటారా






అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఒకప్పుడు కంచుకోటగా టిడిపికి ఉన్న రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపు నాలుగు ఎన్నికల నుండి ఉనికి కోసం అష్ట కష్టాలు పడుతోంది. గడిచిన 4 ఎన్నికల్లో ఓట మిని మూట కట్టుకొని రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా రైల్వే కోడూరులో టిడిపి జెండా ఎగరవేయాలని నాయకులు కార్యకర్తలలో ఉన్న కసి నియోజవర్గ నాయకుల్లో కనిపించడం లేదని జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు వీరు గెలుపు కోసం పని చేస్తున్నారా లేక సొంత బలుపు కోసం పనిచేస్తున్నారా అంటూ కార్యకర్తలే బహి రంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఎవరి నోట విన్న అతడైతేనే ఉమ్మడి అభ్యర్థిగా సరైనోడు అంటూ పలు మండలాల నాయ కులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు. ఆయనకు టికెట్ వస్తే తప్పనిసరిగా హెూరాహెూరీ పోరు లో అయినా గెలిచే అవకాశం ఉందని, ఇతరులు ఎవరు పోటీ చేసిన వైసిపి గెలుపు సునాయాసమని ఉమ్మడి పార్టీల కార్యకర్తలే చర్చించు కుంటున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

మిగతా 5 లో

# ఇసుక రవాణాలో ఏకపక్షం

## అయినవారికి అందలం

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న గుత్తేదారు కంపెనీ



రామాపురం, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఇసుక వ్యవహారంలో గుత్తేదారు ప్రతినిధులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా చిట్లూరు, రాచపల్లి పంచాయతీలలో పాలన్నగారిపల్లి, మంగళపల్లి సమీపంలోని నదులలో కొంత మేర ఇసుక ఉన్నది. ఈ ఇసుకను మండలంలోని సుమారు ఒక 20 కుటుంబాలు ట్రాక్టర్లతో ఇసుక తోలుకొని జీవనం కొనసాగిస్తున్నారు. మండలంలో ప్రభుత్వ ఇసుకపాలసీ పరంగా దగ్గర్లో ఇసుక రీచ్ లు లేకపోవడంతో ప్రభుత్వ గృహ నిర్మాణాలకు గాను అధికారుల అనుమతితో ఇసుక తోలుకుంటూ ఉండేవారు. కానీ కొత్తగా గుత్తేదార కంపెనీ వారు గత ఆరు నెలల నుండి ప్రభుత్వం నుండి ఇసుక పంపిణీ మాకు అనుమతులు వచ్చాయని మా అనుమతి లేనిదే ట్రాక్టర్లు ఇసుక తోలడానికి వీలు లేదని చెప్పి, గృహ నిర్మాణ శాఖ, మండల తాయల్దారు నుండి అనుమతులు ఇవ్వనీయకుండా ఒక రోజుకు 2500 డబ్బు చెల్లించి ఇసుక తోలుకోవాలని కండిషన్ పెట్టారు. ఈ కండిషన్ ప్రకారం అందరూ 2500 డబ్బు కట్టి ఇసుక తోలుతున్నారు. కానీ గుత్తేదారు కంపెనీ వారు గత కొద్దిరోజుల నుండి కొంతమంది దగ్గర 2500 డబ్బులు కట్టించుకుని కొంతమంది దగ్గర డబ్బులు కట్టించుకోకుండా ఇసుక తోలుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. ఇదేమిటిని ప్రశ్నిస్తే మాకు స్థానిక శాసనసభ్యుడు చెప్పగా మేము వారి దగ్గర నుండి డబ్బులు కట్టించుకోలేదు, మీరు కూడా కట్టకుండా తోలుకొండి మాకేం సంబంధం లేదు అని సమాధానం ఇస్తున్నారు. దీంతో కొంతమంది బిల్లులు కట్టకుండా ఇసుక తోలుకోవడానికి ట్రాక్టర్లు వెళితే పోలీసులకు సమాచారం ఇచ్చి ఆ ట్రాక్టర్లను పోలీసులు ద్వారా ఫైన్ కట్టిస్తున్నారు. దీంతో ఇదేమి న్యాయం అని కొంతమందికి ఒక చట్టం, కొంతమందికి ఇంకో చట్టం పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము ఏమైనా ఇసుక బయట రాష్ట్రాలకు సరఫరా చేయలేదు కదా మండలంలోని గృహ అవసరాలకు ఉపయోగిస్తున్నాం. దీనిలో కూడా ఏకపక్షంగా వ్యవహరించడం చాలా విడ్డూరంగా ఉందని మండలంలోని ఏ అధికార బలం లేని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు.

# వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య



లక్కిరెడ్డిపలి, మేజర్‌న్యూస్: లక్కిరెడ్డి పల్లి మండలం లోని కస్తూరి రాజు గారి పల్లెకు చెందిన లక్ష్మీదేవి అలియాస్ మాధవి (27) గురువారం బావిలో పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై విష్ణు వర్ధన్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు 2011 సంవత్సరంలో ప్రసాదు, లక్ష్మీ దేవి అలియాస్ మాధవి వివాహ మైన దని వారికి ముగ్గురు సంతానం ఉన్నారని, తరచూ కట్నం విషయంలో గొడవపడేవారని, గురువారం ఆమె వేధింపులు భరించలేక మనస్థాపం గురై ఆత్మహత్య చేసుకున్నట్లు వారి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేసారు.

# జయ చంద్రారెడ్డిని అందరం కలిసి గెలిపించుకుందాం

## జనసేన ఇన్చార్జ్ సాయినాథ్...



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ని సమిష్టి కృషితో గెలిపించు కోవాలని తంబళ్లపల్లి జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ పిలుపునిచ్చారు. గురు వారం నియోజక వర్గ కేంద్రంతో పోతుల సాయినాథ్, మండల కన్వీనర్ రెడ్డప్ప ఆధ్వర్యం లో మారుమూల గ్రామాల్లో ప్రచార యాత్రతో సుడిగాలి పర్య టన చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డిని గెలిపించు కుంటే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవడం ఖాయం అన్నారు. తంబళ్లపల్లెలో ఎన్నడూ లేని విధంగా జనసేన, టిడిపి, బిజెపి కార్య కర్తలు రెట్టింపు ఉత్సాహంతో ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. సిద్ధారెడ్డి గారి పల్లి, సాలెవీధి, చేలూరి వాండ్లపల్లి, శ్రీనివాస కాలనీ, బీసీ కాలనీ, వెంకటేశ్వర వీధి, విశ్వనాథ వీధి, ప్రేమనగర్ కాలనీ, ఇట్నేని వారి పల్లి, కురవపల్లి, తంబళ్లపల్లె పురవీధుల్లో మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. తంబళ్లపల్లెలో అరాచక, దౌర్జన్య పాలనకు చమర గీతం పాడి తెలుగుదేశం రామ రాజ్య పాలన తెచ్చుకుందామన్నారు. వైకాపా పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గం సహజ వనరుల దోపిడీ, పేదల భూముల ఆక్రమణ, మైనింగ్ దోపిడీ, ఇసుక మాఫియా తో సర్వం నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. రాబోయేది టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఎమ్మెల్యేగా జయ చంద్ర రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందు అతి పవిత్రమైనది

## చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ఫ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు అతి పవిత్రమైనదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. గురువారం మైలవరం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో బాషా, హుస్సేన్ పీర్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని మతాలలో కూడా ఉపవాస దీక్షలు ఉంటాయని కానీ ముస్లింల రంజాన్ మాసంలో జరిగే ఉపవాస దీక్షలు అతి పవిత్రమైనవన్నారు. దీక్షను విరమించే సమయంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ముస్లిం సోదరుల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ సామాజిక వర్గంలో పేదలకు మంచి పౌష్టికాహారం అందించడంలో ముందుకు వచ్చిన సోదరులందరికీ అభినందనలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త చెప్పిన నియమాలలో పేదలకు అన్నదానం చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, జీవితకాలంలో మక్కాను సందర్శించడం వంటి గొప్ప నియమాలు అన్నారు. ముస్లిం సోదరులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్‌బాబుకు సన్మానం

రాయచోటి టౌన్ మేజర్‌న్యూస్: టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శిగా ఎన్నికైన సందర్భంగా వారి కార్యాలయంలో చాకిబండ బలిజపల్లె టీడీపీ నాయకులు, మంత్రి రెడ్డయ్య, బుడ్డా భూషణ్, బుసినేని చెంద్రాయుడు, రాజన్న, నీలా శంకర్, బుడ్డా వెంకటరమణ, పుల్లకొండం ప్రసాద్, దిన్నేపాటి ఆంజనేయులు, బుసినేని బానుచంద్ర, మోహిత్, మోహన్ కుమార్, సాయి కిషోర్, శ్రీ చరణ్, ఆంజనేయులు, బుడ్డా జయశంకర్, అజయ్ కుమార్, శ్రీనాథ్, చరణ్, గణేష్, ధనుష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మున్సిపల్ కార్మికుల పియఫ్ మొత్తం జమచేయాలి



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల పియఫ్ సొమ్ము మొత్తం వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలనీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రామాంజులు పేర్కొన్నారు. గురు వారం స్థానిక సి ఐ టి యు జిల్లా కార్యాలయం నందు యం చెన్నయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ యూనియన్ పట్టణ విస్తృత స్థాయి సమా వేశం లో రామాంజులు మట్లాడుతూ కార్మికులు నిత్యం శ్రమించి తన జీతం లో ని కొంత సొమ్ము ను భవిష్య నిధి గా భద్రపరచు కుంటే పియఫ్ ఖాతా కు జమచేయకుండా వారి సొమ్మును ప్రభుత్వం స్వాహా చేయడానికి అదికారులు సహకరిస్తున్నారని ఇటువంటి అధికారులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు. 2014 నుండి నేటి వరకు 3 ఖాతాలు గా పియఫ్ ను డివైడ్ చేసి దోచుకున్నారని ఆరోపించారు. గత కలెక్టర్ చర్యలతో ఒక ఖాతాగా సరిచేసినట్టే చేసి తప్పుకున్నారని విమర్శించారు. పియఫ్ సొమ్ము మీద ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన ఫలితం లేనందున వచ్చే ఎన్నికల్లో పాలకులకు గట్టి బుద్ధి చెబుతామని మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు యం. చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో అగ్గరామయ్య శంకరయ్య తిరు పాల్ మంగమ్మ తిరపతమ్మ, సుభాషిణి,ఉమా మహేశ్వరీ రమణమ్మ, సురేష్,సిద్దయ్య, చిన్న వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాలలో చిట్వేలి యువకుడు



చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కస్తూరి వారి పల్లి కు చెందిన కేకే అలియాస్ కోటీశ్వర చౌదరి తెలుగుదేశం పార్టీలో దాదాపు కొన్ని సంవత్సరాల నుండి కీలకమైన పాత్రను పోషిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడు అను నిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాడు రాష్ట్రస్థాయిలో సంచల నంగా పేరు గాంచిన యువగలం పాద యాత్రలో రూట్ మ్యాప్ కోఆర్డినేటర్ పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసుకోవడంతో ఒక్కసారిగా అతని ప్రస్థానం రాష్ట్ర రాజకీయాల్లో తన పాత్రను సమర్ధవంతంగా పోషించడం జరిగింది కుటుంబానికి ఫ్యామిలీకి దూరంగా లోకేష్ అన్నకు అండగా యువగలం పాదయాత్ర సమర్ధవంతంగా జరగడంలో తన పాత్రను కూడా కొద్ది వరకు పోషించి పార్టీ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు ఆ తర్వాత భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్రకు కూడా రూట్ మ్యాప్ సభ్యుడిగా సెలెక్ట్ కావడం జరిగింది ఆ తర్వాత నిజం గెలవాలి యాత్రను కూడా భువనేశ్వరి అమ్మవారి వెంబడి ఉండి ప్రస్తుతం ఆ యాత్రలో కూడా పాల్గొంటున్నాడు చిట్వేల్లో ఓ యువకుడు రాష్ట్ర రాజకీయాలలో తనదైన పాత్రను పోషిస్తూ ఉండడంతో కోడూరు తెలుగుదేశం పార్టీ యువత కేకే చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు కేకే చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తను వంతు పాత్రను పోషిస్తున్నానని ఇంకా ఎన్ని రోజులైనా సరే తన కుటుంబానికి దూరంగా ఉండడానికి సంసిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేయడమే తన లక్ష్యమని రాజకీయాలలో లోకేష్ అన్న తనకు ఆదర్శమని కేకే తెలియజేశారు

# రామాపురం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన టిడిపి అభ్యర్థి రాముడు



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని రాచపల్లి చిట్లూరు కల్పనాయుని చెరువు గ్రామాల్లో గురువారం రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి లు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా రాచపల్లి పంచాయతీలోని నాయునివారిపల్లి గంగనేరు క్వాటర్స్ వడ్డేపల్లి బాల్ రెడ్డి గారి పల్లి. చిట్లూరు పంచాయతీ లోని చెరువు ముందర పల్లి కల్పనాల చెరువు పంచాయతీ లోని అగ్రహారం హరిజనవాడ గ్రామాల్లో ఆయన పర్యటించి టిడిపి కార్యకర్తల తో ముఖా ముఖ సమావేశం నిర్వహించారు. తాను రాయచోటి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తను గెలిపించాలని టిడిపి నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు. ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్లి కార్యకర్తలను సంప్రదించి మాట్లాడారు. గ్రామాల్లో ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ప్రచారానికి స్పందన

## మునిసిపల్ వైస్ చైర్మెన్



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 41వ వార్డులో ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందని మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు రెడ్డి పేర్కొన్నారు. 41వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం కౌన్సిలర్ గంజికుంట రామలక్షుమ్మ స్వగృహం వద్ద విలేకరుల సమావేశం మీడియా చేశారు. ఈ సంధర్భంగా వైస్ చైర్మన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పెద్దాయన వరద రాజులు రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడటం లేదని, 5 సార్లు ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ప్రొద్దుటూరు అభివృద్ధి చేయని ఆయన ప్రస్తుతం తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాచముల్లు రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గంజికుంట రామలక్షుమ్మ, రాముడు,డీలర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ పై అవగాహన కల్పించిన సచివాల సిబ్బంది




రామపురం మేజర్‌న్యూస్: 2024 మే లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సరస్వతి పల్లి పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీలో ఆయన ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం లో 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు ప్రతి పౌరుడు తన హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో వీఆర్వో హేమలత వి ఆర్ ఏ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లె అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

- విద్యా,వైద్యం,రహదారుల అభివృద్ధికి పెద్దపీట
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెల్లడి

మదనపల్లె,మేజర్‌న్యూస్:మదనపల్లె అభివృద్ధి సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని,జిల్లా కేంద్రం కంటే వందల కోట్లతో అభివృద్ధి జరిగిందని రాజంపేట ఎంపీ,లోకసభ ప్యానల్ స్పీకర్,లోకసభ వైసిపి పక్షనేత, ఉభయ గోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లి పట్టణంలోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ లో లాయర్స్ అసోసియేషన్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,కుల సంఘాల నాయ కులు, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు,కాలనీ అసోని యేషన్ ప్రతి నిధులు, ఇతర ముఖ్య నాయకులతో ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్,పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడు, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,పీకేఎం చైర్మన్ ఎన్.వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్,ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు,తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు జింక వెంకటా చలపతి, నూర్ అజాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లా డుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని నియోజకవర్గాలకు సెంటరు లో ఉన్నందున రాయచోటి పట్టణాన్ని చేయాల్సి వచ్చిందన్నారు.జిల్లా కేంద్రా



నికి ధీటుగా మదనపల్లిలో వేలాదికోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. మదనపల్లి నియోజకవర్గం ప్రశాంతతకు పేరు అని కొనియాడారు. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే పథకాలు,పింఛన్లు,వైద్యం అందుతుందని కొనియాడారు.ఇక ముందు కేరళ తరహాలో ఆంధ్రప్రదేశ్ కూడా విద్యాపరంగా ముందు ఉంటుందని చెప్పారు.విద్యావంతుడు,ఇంజనీర్ అయిన నిసార్ అహ్మద్ ను మదనపల్లి ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభ పంపాలని కోరారు. మహేష్ బాబు,శరత్ రెడ్డి,మధు,సుబ్బారెడ్డి,కౌన్సిలర్లు ఖాజా,ప్రసాద్ బాబు,ఎస్.వి.రమణ,వెంకట శివా రెడ్డి,రాజేష్,భాను ప్రసాద్, ముబీనా సలీం,వైసీపీ నాయకులు బాలగంగాధర్ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,డాబా రమేష్,భాస్కర్ గౌడు,సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి,హైదర్ వలీ,ప్రకాష్,గట్టు చంద్ర,శ్రీ చందు,పొర్డు లలితమ్మ,వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి,చైతన్య సంస్థ ఎంపీ ఆనందన్, ఆంజనేయులు, సుధాకర్,సురేంద్ర,కోటూరి ఈశ్వర్,అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్..సీఐ ఎన్.శేఖర్



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ :ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి నిద్దతులను మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ ఎన్.శేఖర్ ఎస్ఐ లు వెంకటేష్, రవికుమార్ గురువారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం చికిల బైలుకు చెందిన నరసింహులు కుమారుడు మండెం నవీన్ (29), గంగరాజు కుమారుడు నాగినేని శ్రీనివాసులు (30) కర్ణాటక రాష్ట్రం నుంచి 7 కేసుల కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనంలో తీసుకొని చీకల బైలుకు వస్తున్నట్లు మందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే చీకలబైలు సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బైక్ లో వస్తున్న మద్యం తరలిస్తున్న నిందితులు మేడిపల్లి అడవి మార్గంలో వెళుతు పట్టుబడ్డారని చెప్పారు. పట్టు బడిన వారి నుంచి కర్ణాటక మద్యం సీజ్ చేసి వారిని మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం అక్రమ మద్యం తరలింపు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసామని సీఐ తెలిపారు.

# సాయిఇగ్నైట్ సదస్సుకు అపూర్వ స్పందన

రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో గురు వారం నాడు, బిజినెస్ క్విజ్ ,ఆడ్ జాబ్, యంగ్ మేనేజర్ మరియు ఇన్నో వేషన్ బిజినెస్ ఐడియాస్ వంటి అంశాలపై నిర్వహించిన సాయి ఇగ్నైట్- 2కే 24 కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్య క్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ వై.వి.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్ కరస్పాం డెంట్ శ్రీ వై.వి జయప్రకాశ్ రెడ్డి మరియు విశిష్ట అతిథిగా ఎం.ఎన్.ఆర్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఎం.అశోక్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థను పటిష్టపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ విభాగం కీలకమైనదని కాలేజీ స్థాయిలోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వైవిధ్యమైన ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉత్పాదకరంగంలో భారతదేశం ప్రపంచ దేశాల పెట్టుబడుల స్వర్గధామంగా ఉందని, కావున ఈ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ అని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్ మరియు మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలలో విద్యార్థిని



విద్యార్థులకు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ బోధన మరియు పరిశోధనలు అనుభవిజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి రంగపు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ కళాశాలల నుండి సుమారు 42 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్లూరు లో నారా భువనేశ్వరి కి ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గురువారం రోడ్డు మార్గాన తిరుమల నుండి పోరు మామిళ్లలోని బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్ వద్దకు చేరుకోగానే బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బొజ్జ రోశన్న, లీల కైవల్యా రెడ్డి, అట్లూరు టీడీపి మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్యా లు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య , యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు అట్లూరు క్రాస్ రోడ్డు లో ఉన్న శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయం వద్ద తేనేటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం అక్కడికి చేరుకున్న నారా భువనేశ్వరి అందరికీ అభివాదం చేస్తూ 'నిజం గెలవాలి' అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తెచ్చేందుకు టిడిపి,జనసేన, బిజెపి కార్యకర్తలు ఉమ్మడిగా కృషి చేయాలని , అలాగే ప్రతి ఒక్కరూ అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా నిలబడి నిజాన్ని గెలిపించాలన్నారు . భారీగా అక్కడికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు అభి మానులు పెద్ద ఎత్తున సీఎం సిబిఎన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా దేవాన్ష్ ఫోటో తో కూడిన కేక్ ను నారా భువనేశ్వరి చేతుల మీద గా కట్ చేయించారు . అనంతరం ఆమె అక్కడ నుండి పోరుమామిళ్ల మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్ళారు , రాత్రికి బద్వేల్ పట్టణం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ చెన్నంపల్లి కి చేరుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , జమ్మలమడుగు టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డి, కమలాపురం టిడిపి అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి , అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, కొండూరు సర్పంచ్ సుధా , కొల్లు వెంకటసుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, జై కృష్ణారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ఋషికేశవ, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, సంజీవ్, జగదీశ్వర్ రెడ్డి, బాలకృష్ణ ,శివయ్య స్వామి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన బత్యాల

## నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చలు

రాజంపేట మేజర్‌న్యూస్:టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు రేణిగుంటలో గురువారం నాడు కలిశారు. నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కుటుంబసభ్యులను రేణిగుంట విమానాశ్రయంలో కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై,మరియు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విషయమై నారా లోకేష్ తో చర్చించినట్లు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. అనంతరం నారా దేవాన్ష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు., అలాగే నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణితో మాట్లాడటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్



స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నీటి కొరత లేకుండా చూడాలి

### కమీషనర్ జివిఎస్ ప్రవీణ్ చంద్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలో నీటి కొరత లేకుండా చూడాలని కమీషనర్ జివిఎస్ ప్రవీణ్‌చంద్ అన్నారు. నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఇంజనీరింగ్ విభాగ అధికారులు నగరపాలక ఫిట్టర్లు హెడ్ వర్కర్స్‌తో సమావేశ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నగరంలోని నీటి సరఫరా పట్టికలను జోనవారిగా పరిశీలించారు.నీటి సరఫరా వివరాలను వెబ్సైట్ ద్వారా తెలియజేసేలా తగిన ప్రణాళికలను తీసుకురావాల్సినదిగా ఇంజనీరింగ్ బాగా అధికారులను ఆదేశించారు. నాలుగు జోన్ల వారీగా నీటి సరఫరా కి కావాల్సిన అవసరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా రామరాజు పల్లి, బండి కనుమ ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ మున్సిపల్ ఆఫీసుల నీటి ప్రవాహం వివరాలను తెలుసుకొని ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అధికారులకు కేటాయించిన ప్రాంతాల నందు నీటి సరఫరా ఎక్కడైనా ఇబ్బంది ఉన్నచో అక్కడ చేయవలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రతి ఉద్యోగి మా కుటుంబ సభ్యుడే

### రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు



రాజంపేట, మేజర్‌న్యూస్ : తాము ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వ ఆదేశాలనే పాటిస్తున్నామని, నిబంధనల మేరే వ్యవహరిస్తున్నామని, ఇక్కడ పని చేసే ప్రతి ఉద్యోగి తమ సహచరులేనని అలాంటప్పుడు తాము ఎందుకు ఇతర ఉద్యోగులను ఇబ్బంది పెడతామని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు తెలియజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జీవో వస్తే తాను ఉద్యోగులకు జీతాలు రాకుండా చేస్తున్నానని ఆరోపిస్తూ పత్రికల్లో వార్తలు రావడం బాధాకరం అని, జీవో ఇచ్చినంత మాత్రాన నిధులు కూడా విడుదల కావాల్సిన అవసరం ఉందని, తన చేతిలో లేని పనులను తాను అడ్డుకున్నట్లు ఆరోపించడం తగదని, తాను ప్రభుత్వ ఆదేశాలు, జీవోలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉద్యోగులకు కూడా అన్ని విధాల అండగా ఉంటానని, తనకు సంబంధం లేని విషయాల్లో తనపై ఆరోపణలు చేయడం భావ్యం కాదని, ఒకసైనా నిజానిజాలు తెలుసుకుని ఆరోపనలు చేస్తే బాగుంటుందని ఆయన తెలియజేశారు. వినతి పత్రంలో ఇచ్చిన డిమాండ్లను తన పరిధిలో ఉన్నంత మేరకు పరిష్కరించే అధికారం తనకు ఉందని, కానీ తన పరిధిలో లేని విషయాలను తాను అడ్డుకుంటున్నట్లు చెప్పడం ఏంటని, పాత్రికేయ మిత్రులు కూడా ఏ సందేహాలు ఉన్న తనలో ఏ సందేహాలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

## రూపానందరెడ్డిని కలిసిన న్యాయవాది జల్లి నారాయణ



రైల్వే కోడూరు. మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ రైల్వే కోడూరు ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డిని పుల్లంపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది జల్లి నారాయణ కలిసి తన పేరును రానున్న సార్వత్రిక ఎన్నికలలో పరిశీలించాల్సిందిగా ఆయన రూపానందరెడ్డిని కోరారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రైల్వేకోడూరుకు వస్తున్న సందర్భంలో భారీ ఎత్తున జన సందోహం చేరుకున్నారు. అదే కోవలో రూపానందరెడ్డిని న్యాయవాది జల్లి నారాయణ బయోడేటా ఇచ్చి తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. ఐదు మండలాలలో తనకంటూ బంధువులు ఉన్నారని, న్యాయవాద వృత్తిలో పేదలకు ఎంతో సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రజాసేవ కోసం ఎమ్మెల్యే టికెటు ఆశిస్తున్నానని ఆయన విలేకరులతో పేర్కొన్నారు.

## రెండోసారి ఎమ్మెల్యేగా ఆదరించండి

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల రెండోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు గురువారం నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరిస్తూ రెండోసారి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా తనను జగనన్నకు మరోసారి అవకాశం కల్పిస్తే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతేకాకుండా జగనన్న పాదయాత్రలో చేసిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల కోసం ప్రతి ఒక్కరికి చేయూతను అందించిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని తెలిపారు అలాగే ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డిని. జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ పార్టీ తరపున ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, బిడి గింజల చంద్రమౌళి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చమర్తి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం



రాజంపేట, మేజర్‌న్యూస్ : "నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా గురువారం చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మహిళలు నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. తిరుపతి నుంచి బద్వేలు వెళుతున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రాజంపేట ఎన్టీఆర్ కూడలి చేరుకోగానే తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనారిటీ మహిళలు హాజరై ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని, మహిళల అభ్యున్నతి కోసం అప్పుడూ ఇప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నారా భువనేశ్వరి మహిళలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ బాలత్రిపుర సుందరిదేవి వార్షికోత్సవ వేడుకలు

జమ్మలమడుగు: మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థం శ్రీ బాల త్రిపుర సుందరీదేవి సప్తమ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ శివనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ నూతన పునరుద్దరణ చేసి ఏడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు హరిహరనాథ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శ్రీ చక్ర పూజ, అభిషేకాలు, సహస్ర నామార్చనలు, కుంకుమార్చన, కలశస్థాపన, గణపతిపూజ, నవగ్రహ పూజ, చండి హోమం, పూర్ణహుతి, కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు లు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

### పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం వీరాంజనేయ స్వామి గుడి వద్ద నిజం గెలవాలి కార్యక్రమానికి రోడ్డు మార్గాన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువనేత దారపునేని రాజా నాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆ ప్రాంత మహిళలు శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో నందలూరు ,ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో నారా భువనేశ్వర్ కి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువనేత రాజానాయుడు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ముఖ్యంగా యువత, మహిళలు ఉత్సాహం చూస్తుంటే ఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయం సాధిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ ,రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి, బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు ,తెలుగు యువత కార్యదర్శి నాగభూషణం, బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అడవులను రక్షించండి.. పర్యావరణాన్ని కాపాడండి



సిద్దవటం, మేజర్‌న్యూస్: సిద్దవటం మండల హెడ్ క్వార్టర్ లో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా సప్తగిరి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో నలంద స్కూల్ విద్యార్థులచే పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. లంక మల్ల అభయారణ్యం నిత్యపూజేశ్వర పంచలింగాల వద్ద వన్యప్రాణులు అంతరించకుండా ప్లాస్టిక్ వంటి పదార్థాలు పూర్తిగా తొలగించారు. విద్యార్థులకు విద్యార్థినిలకు అటవీ ప్రాముఖ్యతపై తెలియజేశారు ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి కళావతి మాట్లాడుతూ ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా సిద్దవటం నలందా స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగిందని, అటవీ యొక్క ప్రాముఖ్యత వన్యప్రాణాలను కాపాడే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలియజేశారు. నలంద విద్యార్థులు మాట్లాడుతూ వన్యప్రాణాలను ప్రతి ఒక్కరూ కాపాడే బాధ్యత ఉందని ,అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వంటి పదార్థాలు తిని వన్యప్రాణాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, మనకు ఆరోగ్యం బాగాలేక పోతే వైద్యులు దగ్గరికి వెళ్లామని వన్య ప్రాణులు ఎక్కడికి వెళ్లాయని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ పదార్థాలు అటవీ ప్రాంతంలో వేయకుండా జాగ్రత్త వహించాలని, అటవీ ప్రాంతానికి నిప్పు పెట్టకూడదని పచ్చదనాన్ని కాపాడాలని తెలియజేశారు. సప్తగిరి పర్యావరణ సంఘం అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిత్య పూజ కోన పంచలింగాల వద్ద ప్లాస్టిక్ పదార్థాలను వన్య ప్రాణులు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులచే వారికి అవగాహన కలిగే విధంగా తొలగించామని, పర్యావరణ కాపాడుదాం అటవీ సంరక్షణ పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వన్య ప్రాణులు అంతరించిపోకుండా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఏబీవో హైమావతి, ప్రొటెక్షన్ వాచర్లు నరేంద్ర ,స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సప్తగిరి పర్యావరణ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం



తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, అలాగే ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి, మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం యువ నాయకులు రితేష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి అభ్యర్థి బొజ్జ రోషన్న, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, పార్టీ మండల అధ్యక్షులు భైరవ పట్టణ అధ్యక్షుడు మస్తాన్, మండల సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, చేన్న రాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య,సీతా వెంకటసుబ్బయ్య, ఇమామ్ హుస్సేన్, బిజ్జా భాష, ఎంపిటిసి కల్వకూరి రమణ, మాజీ సర్పంచ్ హబీబ్ ఉన్నిసా, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మొగల్ రహమతుల్లా, సుబ్బారావు, సీతా బాలాజీ, కరీముల్లా అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# గెలుపా బలుపా

అధికార పక్షాన్ని విమర్శించడంలో ఆయన రూటే సపరేట్ అని, కరడు కట్టిన టిడిపి కార్యకర్త అని, ఇప్పటికే ఐదు మండలాలలో టిడిపి తో పాటు అన్ని పార్టీల నాయకులలో కార్యకర్తలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని కూడా ప్రస్తుతం అతనికి టికెట్ వస్తుందా లేదనే అనుమానాలలో అనేకమంది సొంత పార్టీలపైనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటే ఆయన రైల్వే కోడూరు ప్రజలలో వేసుకున్న ప్రత్యేక ముద్రను ఇట్టే గమనించవచ్చు. మరి ఆయన ఎవరో రైల్వే కోడూరు ప్రజలకు, టిడిపి నాయకులకు, జనసేన నాయకులకు, బిజెపి నాయకులకు కూడా బాగానే తెలుసు. అయితే పార్టీ గెలుపు కంటే స్వప్రయోజనాలకే అధిక విలువ ఇచ్చే ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని పార్టీల నాయకులు కలసికట్టుగా పనిచేసే ఆ వ్యక్తి అభ్యర్థి అయితే రైల్వేకోడూరు నియోజకవర్గంలో రసవత్తర పోరు జరగనుంది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## అందరి నోట అదే మాట

గతంలో ఆయన వ్యతిరేకించాం, అయితే తెలుగుదేశం పార్టీలో ఆయన కంటే మంచి అభ్యర్థి దొరకరు, బలమైన వైసీపీని ఎదుర్కోవాలంటే ఆయన అయితేనే సరైనోడు. ఆయనకు టికెట్ ఇస్తే కష్టపడి పనిచేసి విజయం సాధించేలా కృషి చేస్తామని గతంలో ఆయనను వ్యతిరేకించిన వారే ఇప్పుడు స్వాగతిస్తున్నారంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే పలు మండలాల నాయకులు నియోజకవర్గం ఇదే విషయాన్ని చేరవేశారు. టిడిపి రైల్వే కోడూరు నియోజకవర్గంలో బతికి బట్ట కట్టాలంటే విజయం తప్పనిసరి, మరి విజయం సాధించాలంటే సైన్యాధ్యక్షుడు తో పాటు సైన్యం కూడా తప్పనిసరి, వీటన్నిటితోపాటు ఆయుధం కూడా తప్పనిసరి. సైన్యము సైన్యాధ్యక్షుడు తో పాటు సరైన ఆయుధం లేకపోతే యుద్ధం ఎలా ఓడిపోతామో ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజవర్గంలో సరైన అభ్యర్థి లేకపోతే అదే పరిస్థితి రానున్నదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## పోటీ చేస్తే మాత్రం మా ఓటు ఆయనకే,,

ప్రస్తుతం రైల్వేకోడూరులో ప్రతి ఒక్కరిలో నానుతున్న నాయకుడు ఎవరో రాజకీయం తెలిసిన ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. అయితే ఆయన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసినా, లేక స్వతంత్రంగా పోటీ చేసిన మా ఓటు తనకే అనేవారు నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది ఉన్నారు. ప్రస్తుతం ఐదు మండలాలలో చాలామంది మనసులో కూడా ఇదే మాట నానుతూ ఉందని, పార్టీలో చిన్న చిన్న మనస్పర్థలతో నిజమైన నాయకుడిని, కరుడుగట్టిన కార్యకర్తని పోగొట్టుకొలెని అసలైన టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రస్తుతం ఆయన అభ్యర్థిత్వానికి జై కొడుతున్నారు. మరి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఆయనను అభ్యర్థిగా ప్రకటిస్తే మాత్రం రైల్వే కోడూరులో రాజకీయం రంజుగా మారే అవకాశం ఉంది. మరి ఆయన విమర్శలు చేసిన, వీడియోలు చేసిన, నాయకులు కార్యకర్తలతో సమావేశం చేసిన తన రూటే సపరేట్ అని నిరూపించుకున్నారు. రైల్వే కోడూరు లో టిడిపి జెండా ఎగరవేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారు. మరి ఆయన కృషికి ఇప్పుడు నాయకులు కార్యకర్తలు తోడైతే టిడిపి గత వైభవం సాధించుకోవచ్చు. అలా కాకుండా తమకు గెలుపు కంటే తమ బలుపే ముఖ్యం అనుకుంటే మాత్రం వైసీపీ విజయం నల్లేరు మీద నడకే.

# సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలి

## హామీలిచ్చి మోసం చేసిన ఘనత చంద్రబాబు

## గుట్టపల్లి గురిగింజ కుంట గ్రామాలలోఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

సంబేపల్లి, మేజర్‌న్యూస్: సంక్షేమం అభివృద్ధి కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం గుట్టపల్లె వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గుట్టపల్లి గురిగించుకుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు . ఇంటింటి ప్రచారంలో జగన్ ప్రభుత్వం లో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియపరుస్తూ , మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి,ఆశీర్వదిస్తే ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. ,ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి మరోమారు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. వై ఎస్ ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు , ఆటో వాలా లకు ఆర్థి సహాయం, బీసీ లకు చెందిన విద్యార్థుల తల్లులకు ఆమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహభాగం బీసీ లు లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం



జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచులు చిదంబర రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ నాయక్ , వైస్ ఎంపీపీ పొత్తూరు రవీంద్రనాయుడు, వైసిపి నాయకులు గొర్ల రమేష్ రెడ్డి,మాజీ ఎంపిపి నాగిరెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డ, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, నూర్ అహమ్మద్, బిసి సెల్ నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్, వసంతు శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి,నాయకులు యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శివారెడ్డి,మాజీ ఎంపిటిసి శివయ్య, వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి,లాయర్ శ్రీనివాసులు రెడ్డి,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ,తిరుపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం



వేంపల్లె మేజర్‌న్యూస్: అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై డిఆర్ఓ గుర్రప్ప విధ్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అటవీ ప్రాంతాలు, అడవిలో ఉండే పక్షులు, జంతువులు, ముఖ్యంగా టైగర్ జోన్ గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు జీవనాధారాలైన గాలి, ఆహారానికి ఆలవాలమైన అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానవాళి మనుగడకు, భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా జీవించ డానికి అడవులను సంరక్షించాల్సిన ఆవస్యకత, పరిస్థితి నెల కొందన్నారు. వన్యప్రాణులకు ఆవాసాలైన అడవులను కాపాడుకుంటేనే జీవ వైవిధ్యం వర్ధిల్లుతుందన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహకారం అందిస్తేనే అడవుల విస్తీర్ణంలో వృద్ధి నమోదవుతుందన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, ఎఫ్బీఓలు మధు, శివమోహన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సుబ్బరాయుడు, రెడ్డి కుమారి, శీను తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్ట్



అట్లూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా జమాల్ పల్లె గ్రామం, సికేదిన్నె మండలానికి చెందిన సిగె వెంకటయ్య 45 సం,అనే వ్యక్తి నాటు సారా కలిగి ఉన్నాడని పోలీస్ స్టేషన్ కు సమాచారం రావడంతో వేమలూరు క్రాస్ వద్ద అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద 15 లీ, నాటు సారా ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అట్లూరు మండల ఎస్సై కెసి రాజు తెలిపారు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించకూడదన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన సి - విజిల్, నో యువర్ కాండిడేట్, ఓటర్ హెల్ప్ లైన్, వంటి యాప్ లను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వాటి ద్వారా చాలా సమాచారాన్ని పొందవచ్చనన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిరోజు వార్తా పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై అధికారులు వెంటనే స్పందించాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఎం సి సి వై లైసెన్స్ జరగకుండా ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు పోలీస్ చెక్ పోస్ట్ లను తరచూ విజిట్ చేస్తూ ఉండాలని ప్రతి చెక్ పోస్ట్ నందు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఓ టర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్స్ పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నామినేషన్లు స్వీకరణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నామినేషన్ జరిగే సమయంలో వీడియో గ్రఫీ, ఫోటో గ్రాఫీ తప్పక చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఏ ఎస్ పి డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డిఓలు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్ రావు, ఆర్వోలు, నోడల్, అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంజి ఆధ్వర్యంలో వైసిపి ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో 41 వ వార్డు నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, యువ నేత రాచమల్లు రాఘవేంద్ర రెడ్డిలను ఘన స్వాగతం పలికిన 41 వ వార్డు కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ , వార్డు ఇన్‌చార్జి గంజి ఆంజనేయులు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు.

**అపూర్వ ఆదరణ చూపించిన వార్డు ప్రజలు :**

ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు మరొకసారి ఎమ్మెల్యేగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరొక సారి అవకాశం కల్పించాలని ,మంచి చేసి ఉంటేనే ఆదరించాలని వార్డు లోని ,ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.ఈ ప్రచారంలో పాల్గొన్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమణి, రాచమల్లు రమాదేవి, వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, యువనేత రాచమల్లు రాఘవేంద్ర రెడ్డిలు అనంతరం ఘన స్వాగతం పలికిన 41 వ వార్డు కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ, ఇన్‌చార్జి డీలర్ గంజికుంట ఆంజనేయులు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అవకాశం కల్పించాలని, మంచి చేసి ఉంటేనే ఆదరించాలని వార్డు లోని, ప్రతి గడపకు వెళ్లి ఓట్లు ప్రజలను అభ్యర్థించారు.

# సేంద్రియ,జీవన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు

**నవభారత్ ఫర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ కె.సుదర్శనాచారి**



నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్ : సేంద్రియ మరియు జీవన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సుల ద్వారా చైతన్య పర్చడం జరుగుతోందని నవభారత్ ఫర్టిలైజర్స్ ఫిల్డ్ ఆఫీసర్ కె.సుదర్శనాచారి అన్నారు. గురువారం నిమ్మనపల్లి మండలం అయ్యవారిపల్లి, నిమ్మనపల్లి, పూజారిపల్లిలో అవగాహనా సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా కె.సుదర్శనాచారి మాట్లాడుతూ సేంద్రియ,జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించడంతోపాటు అధిక దిగుబడులను పొందవచ్చునని వివరించారు.నవ భారత్ ఫర్టిలైజర్స్ రైతులకు అందించే సేంద్రియ ఎరువుల వాడకం వలన అధిక పూత, దిగుబడులను అందిస్తాయనియన్నారు.పంటల సాగులో రసాయన ఎరువులు వినియోగం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం కావడంతోపాటు కాల క్రమంలో సాగు భూమిలో భూసారం తగ్గిపోయి,పంట దిగుబడులు తగ్గిపోతాయని వివరించారు. అలాగే మానవ,జంతు జాతులకు ముప్పు కలిగిస్తాయని,పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయని చెప్పారు. జీవన ఎరువుల వేయడం వలన భూమిలోని మిత్ర పురుగులు,సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు పంటకు కావలసిన పోషకాలను అందించి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. నవ భారత్ ఫర్టిలైజర్స్ సంస్థ గత 20 సంవత్సరాల నుండి సేంద్రియ, జీవన ఎరువును అందిస్తు గ్రామీణ రైతులకు అండగా ఉంటూ సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు జూనియర్ ఎండిఈ కె.సుదర్శనాచారి,డిడిఎస్ఎం సురేష్, టి.యం.గంగా ప్రసాద్,రైతులు పాల్గొనారు.

# నేడు నారా భువనేశ్వరి కలసపాడు మండలంకు రాక

కలసపాడు మేజర్‌న్యూస్: నిజం గెలవాలి ప్రజా యాత్రలో భాగంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలానికి నారా భువనేశ్వరి గుండెపోటుతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు శుక్రవారం కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె, బ్రాహ్మణ పల్లె, కొండపేట, తదితర గ్రామాలలో నేడు పర్యటించనున్నారని కలసపాడు తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి గోపవరం వెంకట్రామిరెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా దారా పారేశి



మదనపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన దారా పారేశి నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ దారా పారేశి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేశారని కొనియాడారు.ఆయన కష్టాన్ని గుర్తిస్తూ పార్టీ అధిష్ఠానం ఈ పదవిని అప్పగించిందన్నారు.ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పదవికి ఆయన వన్నె తీసుకొస్తారని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం దారా పారేశి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ,ఏపీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిలమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్,వేల్పుల శ్రీధర్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు త్వరలో జరగబోవు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.కేంద్రంలో రాహుల్ గాంధీ,రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ కిసాన్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు టైలర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలు రామ తులసి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని కవలకుంట్ల గ్రామానికి చెందిన శేషమ్మకు అధిక రక్తస్రావం కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా గర్భసంచి ఆపరేషన్ చేయాలని, అందుకు రక్తం తప్పనిసరిగా అవసరమని కుటుంబ సభ్యులకు డాక్టర్లు సూచించారు. అరుదైన- ఏ నెగిటివ్ రక్తం కావడంతో రక్తం దొరక ఇబ్బంది పడుతున్న బాధిత మహిళ కుటుంబ సభ్యులు వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలైన ముత్తుముల రామతులసిని సంప్రదించారు. వెంటనే స్పందించిన రామతులసి ఐదవసారి రక్త దానం చేసి తన ఔదార్యాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా రామతులసి మాట్లాడుతూ రక్తదానంపై మహిళలు అపోహలు వీడాలని, 18 ఏళ్ల దాటి ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. తనది అరుదుగా లభించే రక్తం కావడంతో ఎప్పుడైనా, ఎక్కడైనా రక్తం అవసరమని తెలిస్తే రక్తదానం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. గతంలో ప్రొద్దుటూరు, తిరుపతి, పోరుమామిళ్లలో రక్తదానం చేశానన్నారు. రక్తదానం చేసేందుకు మగవాళ్లు జంకుతున్న నేటి తరుణంలో మహిళ లు కూడా రక్తదానం చేసేందుకు ఎప్పుడు ముందుంటున్న రామతులసిని పలువురు ప్రశంసిస్తున్నారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..



పెనగలూరు, మేజర్‌న్యూస్ : పెనగలూరు మండలం చక్రం పేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాంశాల పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని ప్రధాన ఉపాధ్యాయులు గోపాలకృష్ణ సూచించారు. విద్యార్థులు తమ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో మొక్కలను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు చక్రంపేట ఉన్నత పాఠశాలలో గురువారం రోజు పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి విద్యార్థులు హరిప్రియ ,దివ్యశ్రీ ,రేష్మ మొక్కలు నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రమీల, శ్రీవాణి ,కృష్ణకుమారి, అన్వర్ భాష, మహేంద్ర ,సుదర్శన్ ,హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# అభ్యర్థులు లేని చోట ఎన్డీయేకు మద్దతు

**ఆర్‌పిఐ నాయకులు అజయ్ ప్రసన్న, రమేష్ బాబు**



కడప సిటి, మేజర్‌న్యూస్ : తమ పార్టీ అభ్యర్థులు లేని చోట ఎన్డీయేకు మద్దతు ఇవ్వాలని పార్టీ జాతీయ నాయకత్వం తీర్మానం చేయడం జరిగిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎన్.డి అజయ్ ప్రసన్న, ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబులు తెలిపారు. గురువారం వారు నగరం లోని వారి కార్యాలయం ఆవరణలో మీడియాతో మాట్లాడారు గత 16 వతేదీ కాకినాడ జిల్లా జగ్గంపేట లో జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి రాం దాస్ అత్వాలే ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిందన్నారు ఇందులో ముఖ్య అతిథులుగా ఆపార్టీ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా॥ ఎం. వెంకట స్వామి పాల్గొని ఆంధ్ర పార్టీ శాఖ రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలను సూచించారు రాష్ట్రం లో 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి అనుసరించే విధానాలను ఆయన ప్రస్తావించారని చెప్పారు ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ గౌడ్,కార్యనిర్వాహక కార్యదర్శి తోట రవికుమార్, కడపను నాగదాసరి గాంధీ వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు.

# ఓటర్లకు అవగాహన ర్యాలీ




చిన్నమండెం సూర్యన్యూస్ : చిన్నమండెం మండలం నందు, కలిబండ, పడమటికోన, చిన్నర్సుపల్లి ఓటరులకు అవగాహణ ర్యాలీ, సదస్సు నిర్వహించమైనది, సదరు ప్రోగ్రామం నందు, తహసిల్దారు, , సచివాలయం సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా సూపర్ వైజార్ పోలుగోనడం జరిగినది.

# వ్యక్తి అదృష్టం పై కేసు నమోదు



రాజంపేట, మేజర్‌న్యూస్: కొండారెడ్డి నరసింహారెడ్డి అదృశ్యంపై రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం కేసు నమోదు. వివరాల్లోకి వెళితే చిట్వేలు మండలం దొగ్గలపాడు గ్రామానికి చెందిన కొండారెడ్డి నరసింహారెడ్డి ఈనెల 13వ తేదీ నుంచి కనిపించడం లేదని ఇతని వయసు 56 సంవత్సరాలు ఉంటుందని, నలుపు రంగులో, ఇతను తెల్లని చొక్కా తెల్ల పంచ ధరించి ఉన్నదని ఇతని సంబంధికులు కేసు నమోదు చేసినట్లు రాజంపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఆచూకీ తెలిసినవారు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో తెలియజేయవలసిందిగా ఆయన కోరారు.

# మానవత్వం పరిమళించేలా హెల్పింగ్ మైండ్స్ సేవలు

**అనాధ మృతదేహానికి దహన సంస్కారాలు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలో చిత్తు కాగితాలు పోగు చేసుకుని జీవనం సాగించే భార్య భర్తలలో భార్య అనారోగ్యంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.దహన సంస్కారాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఆమె భర్త తల్లడిల్లి పోయాడు. ఆత్మ బంధువులుగా మేము న్నామంటూ అతనికి ధైర్యం చెప్పి, దహన సంస్కారాలకు అయ్యే పూర్తి ఖర్చు భరించి,అంబులెన్స్ మాట్లాడి,హిందు సాంప్రదాయబద్దంగా ఆమె దహన సంస్కారాలు నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం కరోనాతో పోరాడుతూ తనువు చాలించిన 917 కరోనా మృతదేహాలను వారి వారి మత సాంప్రదాయ బద్దంగా నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.మహిళ దహన సంస్కరాల నిర్వహణలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థ సభ్యులు కిరణ్,ఇలియాజ్,పురుషోత్తం,సాంబ పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

### ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్ వలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు సంక్షేమ పాలన అందించాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, ఏపి సివిల్ సప్లై సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలి పేర్కొన్నారు. గురువారం స్థానిక భరత్ నగర్, జెండామాను వీధి, తిరుమల హాలు వీధి, కుమ్మరవీధి తదితర ప్రాంతాల్లో మేము సిద్ధం - మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని చేపట్టా రు. ప్రతి ఇంటి గడపకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో.. సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో ప్రయణిస్తోందన్నారు. అలాగే జిల్లా అభివృద్ధితో పాటు నియోజక వర్గంలోని పులివెందుల, వేంపల్లె మండలాలు అత్యంత ప్రాధాన్యత చాటుకునే విధంగా అభివృద్ధి జరిగాయన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిందన్నారు. నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. పేదల పక్షపాతి గా, పేదల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి, మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ ఎంతో ఉందన్నారు. నిరంతరం ప్రజా సేవకే తప్పిస్తున్న ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హబిబుల్లా, వార్డు సభ్యుడు సురేంద్ర, ఎస్టీ సమీర్, ప్రభాకర్ రెడ్డి, మదార్, నాయబ్, లోకేష్, సుబ్బరా యుడు, పండు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరిన రఫీక్



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 9వవార్డు శ్రీనివాసనగర్ నందు మైనార్టీ నాయకుడు గఫార్ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం తెదేపా మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైకాపాలో వార్డు ఇన్‌చార్జిగా పనిచేసిన రఫీక్ వారి కుటుంబ సభ్యులతోపాటు 100 కుటుంబాలు,కార్యకర్తలు తెలుగుదేశంపార్టీలో చేరారు , వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ,మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి. అనంతరం పార్టీలో చేరిన నాయకుడు రఫీక్ మాట్లాడుతూ వైసిపిపార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని అయినా తగిన గౌరవం అక్కడ లేదని స్థానిక నాయకత్వం బాగాలేకే తెలుగుదేశంపార్టీలో చేరానని గతంలో వరదరాజులరెడ్డి పాలన చూసామని ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్నా శాంతిభద్రతలు ఉండాలన్న వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా ఉండాలని వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా పెద్దాయనను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. వార్డు నందు తెదేపా చేరిన ప్రధాన నాయకులు షఫీ బాబా పండు జాకిర్ హెష్యాన్ షరీఫ్ సుభహాన్ మస్తాన్ షఫీ సతీష్ ఉసేనయ్యా సాదిక్ నూర్ బాషా, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా, జనసేన నాయకులు సుంకర మురళి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్.ఐ. లోకేష్ రెడ్డి

నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్: నిమ్మనపల్లి మండలంలోని తవళం, వెంకో జిగారిపల్లి, కొండయ్య గారిపల్లి, అడసుపల్లి, నిమ్మనపల్లిలో ఎస్ఐ లోకేష్ రెడ్డి గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించడం, రూట్ మ్యాప్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తామని తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడు వైసీపీలో చేరిక



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : మైలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల గురువిరెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు గురువారం ఆయనతోపాటు మల్లెల చిన్నగురురెడ్డి మరో 20 కుటుంబాలు వైసీ పార్టీలో చేరారు ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగిందని వైఎస్ఆర్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామసు బ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పెన్షన్లు సంక్షేమ పథకాలు ప్రగతి ఒక్కరికి అందించేందుకు జగనన్న కృషి చేస్తున్నారని అన్నారు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ గెలుపునకు ఆయన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో హా ఆర్తి కల్చర్ చైర్మన్ సముటూరు ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి నారపరెడ్డి జగదీశ్వర్ రెడ్డి దుడియం విష్ణువర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషాకు ప్రజలు బ్రహ్మరథం

### చీకలబైలు సర్పంచ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాకు ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారు.ఇందులో భాగంగా గురువారం చీకలబైలు సర్పంచ్ మంద్యం ప్రభా కర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆ బైక్ ర్యాలీలో షాజహాన్ బాషా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ షాజహాన్ బాషా ప్రజల హితం కోరే నాయకుడిని, అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే మదనపల్లె నియో జకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన పుడు నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారన్నారు.ప్రస్తుతం ఉమ్మడి అభ్యర్థిగా ఆయన బరిలో నిలవడంతో మదనపల్లెలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు,నాదెళ్ల విద్యాసాగర్,నాదెళ్ల శివన్న,నాగూర్ వలి, షంషీర్, పూలకుంట్ల హరిబాబు, డ్యాన్స్ రెడ్డెప్ప, చెంబకూరు అమరనారాయణ, భాస్కర్, చీకలబైలు గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు



కొండాపురం మేజర్ న్యూస్ :అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాలు మేరకు కొండాపురం మం డలం తాళ్ళప్రొద్దుటూరు పోలీ సు స్టేషన్ పరిధిలోని గ్రామా ల్లో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజ లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవ హరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వ హిస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలైనా తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తాళ్ళప్రొద్దుటూరు సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖరిలి కోరారు.

## ఘనంగా తిరుపతి రెడ్డి 9వ వర్ధంతి-సిపిఐ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ప్రాంత ఉద్యమ నిర్మాతలో ఒక్కరైన కామ్రేడ్ కల్లూరు తిరుపతిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన రాజా సాహెబ్ పేట లో నిర్మించిన ఆయన స్థూపం వద్ద బద్వేల్ సీపీఐ ఏరియా సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతు ఉద్యమ నాయకుడిగా, నిరంతరం పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిగా, బద్వేల్ నియోజకవర్గం లో పార్టీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి తిరుపతి రెడ్డిని గుర్తు చేశారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టు కోసం, ఈ ప్రాంత రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, రైతు కోసం భూస్వాములకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన నిజమైన కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఐకరయ్య, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్ర మోహన్ రాజు, పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, సుబ్బారెడ్డి, జీ యల్ నరసింహ, పీవీ రమణ,పెంచలయ్య, ఇమ్మాని యేల్, , వారి కుటుంబ సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి,మరియు పెద్ద యెత్తున పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్ర ఏరాటు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన బెటాలియన్ వద్ద శుక్రవారం చలివేంద్ర ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెడ్ రవిశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టు కుని ప్రజల సౌకర్యం నిమిత్తం చలివేంద్ర ఏర్పాటు చేశామని, వేసవి కాలంలో ఎక్కువగా కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తీసుకోవాలని, వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ ఈ జాగ్రత్తలు పాటించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిని కాపాడండి సారూ!

### తాహసిల్దార్‌కు దలవాయపల్లి గ్రామస్తుల ఫిర్యాదు



పుల్లంపేట, మేజర్‌న్యూస్: తమ గ్రామంలోని గ్రామ కంఠం భూమిని కాపాడండి సారు అంటూ పుల్లంపేట మండలం దలవాయిపల్లి గ్రామ ప్రజలు తాహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం వారు ఫిర్యాదు అనంతరం మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తమ గ్రామంలో శ్రీరాముల గుడి ముం దు గ్రామ కంఠం ఉందని, ఆ స్థలాన్ని దేవుడి కార్యక్రమాలకు వినియోగిం చుకుంటూ ఉండేవారమని, అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిలో రాళ్లు నాటి కంచి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎంత చెప్పినా వారు వినక పోవడంతో పుల్లంపేట తాహసిల్దార్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశామని, తప్ప నిసరిగా దేవుని కార్యక్రమం కొరకు ఈ గ్రామకంఠం భూమిని దేవాలయానికి కేటాయిస్తే, భవిష్యత్తులో ఉత్సవాలు జరుపుకునేందుకు వీలుగా ఉంటుందని, గ్రామ కంఠం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాల ని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై స్పందించిన తాహసిల్దార్ వెంకట నారాయణ మాట్లాడుతూ గ్రామకంఠ భూమి చుట్టూ హద్దులు వేసిన వ్యక్తుల వద్ద ఏమి ఆధారాలు ఉన్నాయో తీసుకురావాలని, విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రాబోయేది టిడిపి ప్రభుత్వమే

## ముక్కవారిపల్లిలో భువనేశ్వరి కి ఘన స్వాగతం.. రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగతం,,





ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: రాబోయేది రామరాజ్యాన్ని నడిపించే టిడిపి ప్రభుత్వమేనని నారా భువనేశ్వరి తెలియజేశారు. గురువారం తిరుమల దర్శనం అనంతరం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బద్వేలుకు వెళుతూ మార్గ మధ్యంలో ముక్కావారిపల్లి వద్ద ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా కుటుంబం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా లేరని, అరాచక పాలన కొనసాగుతుందని, ప్రజల కోసం పోరాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తప్పుడు కేసులు అరెస్టు చేయడం అనేకమంది కార్యకర్తల మనసులను గాయపరిచిందని, వారిని ఓదార్చి వారి కుటుంబాలను ఆదుకున్నందుకే తాను నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని, ప్రతి నాయకుడు కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని, కష్టపడ్డ ప్రతి నాయకుడికి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుందని, ప్రజలు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా జీవించేలా పాలన కొనసాగిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు, టిడిపి సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాద నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు ఘనస్వాగతం పలికారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పర్యటనకు వెళ్తున్న భువనేశ్వర్‌కి కార్యకర్తలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ రెస్టు చేసిన సందర్భంలో రైల్వే కోడూరులో పార్టీ కార్యకర్తలు మహిళలు 53 రోజులు దీక్షలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారని పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం కోసం ప్రతి కార్యకర్త అండగా ఉండాలని పిలుపునిచ్చారు. దుర్మార్గ పాలనపై అంతిమ విజయం టిడిపిది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు, పారిశ్రామికవేత్త విశ్వేశ్వర్ నాయుడు, కోడూరు మండల అధ్యక్షుడు కొమ్ము శివ, ఓబులవారిపల్లి మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, చిట్వేల్ మాజీ మండల అధ్యక్షుడు కేకే చౌదరి, మాధవరం పోడు మణిరాజు,చంద్రశేఖర్ రాజు,చిన్న ఈశ్వర్ రాజు,మధుసూదన్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలం లెక్కలవారిపల్లె పంచాయతీ గంజికుంట కి చెందిన నరసింహులు, మహేష్, నాగేష్, వెంకట రమణ మరియు రాము తదితర 20 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో టీడీపీ లోకి చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో లెక్కలవారిపల్లె సర్పంచ్ జయభారత్ రెడ్డి, గంజికుంటస్వామి , మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక రూరల్ పరిధిలోని ఒక ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని నవ్య ఫస్ట్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ చదువుతుంది. మృతి చెందిన నవ్య గుంతకల్ వాసి మధ్యాహ్నం హాస్టల్ నందు ఎంతసేపటికి తలుపులు తెరవకపోవడంతో తలుపులు తెరిచిచూడగా ఉరి వేసుకుని మృతి చెందిన నవ్య మృతిపై రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి విచారణ కొనసాగిస్తున్నారు. కళాశాల కథనం మేరకు పరీక్ష రాసి ఆరోగ్యం సరిగా లేదని హాస్టల్ రూమ్ కి వెళ్ళి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.

## జాతీయస్థాయి సింపోసియంలో మిట్స్ విద్యార్థికి మొదటి బహుమతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు చదువుతున్న విద్యార్థులు కడపలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయీ టెక్నికల్ సింపోసియంలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగములో మూడవ సంవత్సరం చదువుతున్న ఇంద్ర కుమార్, మాధవరావులు "క్రాప్ రెకమెండేషన్ బేస్డ్ ఆన్ ఎన్ పికె వాల్యూస్ యూసింగ్ ర్యాండమ్ ఫారెస్ట్" అను అంశమును పరిశోధన పత్ర పోటీలలో ప్రదర్శించి మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రము, షీల్డ్‌ను అందుకున్నట్లు ఆయన అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తెలియాజేశారు.

## నారా భువనేశ్వరికి, బత్యాల ఘన స్వాగతం

### భత్యాలకు టికెట్ ఇవ్వాలని కార్యకర్తల విన్నపం



రాజంపేట, మేజర్‌న్యూస్ : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి గురువారం నాడు రాజంపేట నియోజకవర్గం మీదుగా బద్వేల్‌కు వెళ్తుండగా రాజంపేట నియోజకవర్గం ప్రారంభమయ్యే వెంకట రాజంపేటలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయుకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు, తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెను ఆహ్వానిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారు మాట్లాడుతూ నాన్నగారు పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు రాజంపేటలో ఏ పార్టీ అయితే గెలుస్తుందో, ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతుందని ఒక ప్రగాఢ విశ్వాసం. ఎవరైతే పార్టీకి కష్టకాలంలో ఆదుకుంటారో,అండదండగా నిలుస్తారో, వెన్ను చూపకుండా ముందుకు వెళతారో వారికే పార్టీలో ప్రథమ స్థానం ఉంటుందని, ఈనాటి వరకు ఇదే సాంప్రదాయం కొనసాగుతోంది. ప్రస్తుతం రాజంపేటలో 2019వ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినటువంటి వ్యక్తి బత్యాల చంగల్ రాయుడు ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనాటి నుంచి నేటి వరకు కార్యకర్తలలో మనోధైర్యాన్ని నింపుతూ, ప్రతి ఒక్కరిని కలుపుకుని పోతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు చెప్పిన విధంగా "సమాజమే దేవాలయం – ప్రజలే నాదేవుళ్ళు" అంటూ ముందుకు పోతూ, ఈ నాలుగున్నర సంవత్సరాల పాటు కష్టపడి కార్యకర్తలకు అండగా నిలిచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీకి అండగా నిలిచిన వ్యక్తి బత్యాల చంగల్ రాయుడు అన్నారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా భావించి ముందుకు పోతున్న బత్యాల చంగల్ రాయుడు ఎంతోమందికి తనదైన రీతిలో సహాయ సహకారాలు అందిస్తూ వారిని ముందుకు నడిపిస్తున్నారు. కావున తమరు దయవుంచి ఎవరైతే పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి పార్టీ అభివృద్ధికి పాటుపడి, కార్యకర్తలకు అండగా నిలచారో వారికే టికెట్ కేటాయించి వారిని గెలిపించి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు, నారా చంద్రబాబు అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా, రాజంపేటను అభివృద్ధి పరిచే విధంగా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా తమ సహాయ సహకారాలు అందించిన బత్యాల చంగల్ రాయుడుకి టికెట్ కేటాయిస్తే రాజంపేటలో బత్యాల చంగల్ రాయుడుని ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని ఈ రాష్ట్రాన్ని దుర్మార్గుల చేతిలో నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనకున్నదని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే పాల్గొన్న కార్యకర్తలు ప్రతి ఒక్కరు టికెట్ బత్యాలకు ఇవ్వాలని ఆమెకు లేఖలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, బి.మఠం, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# సంచలన ఫలితాలకు కేరాఫ్ శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల

### - ఇంటర్మీడియట్ విద్యలో సరికొత్త ఒరవడి - ప్రారంభమైన ఎంసెట్ షార్ట్ టర్మ్ కోచింగ్
### - కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ విద్యలో అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,కదిరి రోడ్డులోని శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల నూతన ఒరవడిని సృష్టిస్తోంది.అనతి కాలంలోనే సంచలన ఫలితాలను నమోదు చేసి సరికొత్త అధ్యాయం సృష్టించింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత,నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు.20 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన విద్యార్థులకు కలిసి వచ్చే అంశం.ఐపీఈ మార్కులతోపాటు ఎంసెట్ నందు విద్యార్థులను ర్యాంకుల వైపు నడిపించడం మా ప్రత్యేకత అన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సామాజిక స్పృహ,జాతీయ భావాలను పెంపొందిస్తున్నామన్నారు. తమ కళాశాల విద్యార్థులు 2023 ఇంటర్మీడియట్ ఫలితాల్లో సీనియర్ ఎంపీసీ విభాగంలో 983,980,978,972,962, 958, 943, 941 మార్కులు,బైపీసీ విభాగంలో 952 మార్కులు సాధించారని, జూనియర్ ఎంపీసీలో 460,459,457,456,454,452 మార్కులు, బైపీ




సీలో 426 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. 2022 ఏపీఎంసెట్ నందు 5460,7308, 11154, 12332 రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు .ప్రస్తుతం మార్చి 18 నుండి ఏపీ ఎంసెట్,టీఎస్ ఎంసెట్,జేఈఈ మెయిన్స్,నీట్ –2024లకు మొదటి బ్యాచ్ షార్ట్ టర్మ్ కోచింగ్ ప్రారంభమైందని,మార్చి 25 నుండి సెకండ్ బ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే షార్ట్ కట్ మెథడ్స్ కోచింగ్ ద్వారా కేవలం 50 రోజుల్లోనే ఇంజనీరింగ్,మెడిసిన్ నందు ర్యాంకులు సాధించే విధంగా మెళుకువలు నేర్పించబడునున్నారు.ప్రస్తుతం జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ కళాశాలలో వారి పిల్లలను చేర్పించి ఉజ్వల భవిష్యత్తులకు బాటలు వేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 8099955611,9533844033 అనే మొబైల్ నెంబర్లు మరియు శ్రీమదనపల్లె జూనియర్ కళాశాలను సంప్రదించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి,డైరెక్టర్ నాగిరెడ్డిల అధ్యాపక బృందం సహకారంతో దిగ్విజయంగా ముందుకు సాగుతున్నామన్నారు .తమ కళాశాల పురోభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ఉండాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సుల్తాన్



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, యువ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని, తమ జాతీయ కాంగ్రెస్ పార్టీ తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సుల్తాన్ అన్నారు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది తమ కాంగ్రెస్ పార్టీయే నని అన్నారు దేశంలో తమ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఉందే తప్ప కొత్తగా మోడీ చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు తమ కాంగ్రెస్ సెక్యులర్ భావాలు కలిగిన పార్టీ అని తెలిపారు అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా ఉండాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి యువనేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు బిజెపి ఎప్పుడు అధికారంలోకి వచ్చిన మైనారిటీలపై దాడులు చేస్తూ మతాల పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నుతోందని చెప్పారు నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక దేశ ప్రగతి మరో వంద సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని విమర్శించారు దేశ ప్రజలకు సంక్షేమం అందించ కుండా మతాల పేరుతో తిరోగమనం వైపు తీసుకెళ్లడం సిగ్గు చేటన్నారు మతం పేరు చెప్పకుండా నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న బిజెపి గెలవాలని సవాల్ విసిరారు ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసిందని చెప్పారు వైఎస్సార్ హయాంలో 4శాతం రిజర్వేషన్లతో ఎంతో మంది మైనారిటీ విద్యార్థులు లబ్ధి పొందారని చెప్పారు నరేంద్ర మోడీ దేశానికి శని లా దాపురించాడని రాబోయే ఎన్నికల్లో బిజెపిని గద్దె దించక పోతే దేశం చాలా నష్టం పోతుందుని చెప్పారు.

# వైవీయూ స్నాతకోత్సవ దరఖాస్తు స్వీకరణ గడువు పెంపు

కడప వైవియూ, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాల యం ఏప్రిల్ మాసంలో జరప తలపెట్టిన స్నాతకోత్సవంలో డిగ్రీ, పీజీ ,పి.హెచ్.డి పట్టాలు పొందడా నికి దరఖాస్తు స్వీకరణ గడువును ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు విద్యార్థుల అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటిదాకా వివిధ డిగ్రీల పట్టాల కోసం 8,898 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

# దళితుల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

### నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ : వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రశ్నించిన వారి పైన అక్రమ కేసులు బనాయిచడం జరుగుతోందని టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ విమర్శించారు గురువారం స్థానిక మాసాపేటలో ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రత్యర్థుల ఆస్తులను కొల్లగొట్టడం దళితుల భూములను కబ్జా చేయడం వైసిపి ప్రభుత్వం లోని నాయకులకు వెన్నతో పెట్టిన విద్యని ఇందులో భాగంగానే కడప నగరం నడిబొడ్డులోని ఖలీల్ నగర్ యందు స్వాతంత్ర సమరయోధుడు ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే స్వర్ణ నాగయ్యకు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు అంతే కాకుండా ఆయన కుమారుడు స్వర్ణ తిరుపాలయ్య భూమి నాలుగు ఎకరాలు చిన్నమాచుపల్లిలో కూడా ఉండేదన్నారు ఇవన్నీ చూస్తుంటే దళితులకు సంబంధించిన భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు ఈ రాష్ట్రానికి మళ్లీ నారా చంద్రబాబునాయుడును ప్రభుత్వంలో దళితుల అభివృద్ధికి పాటుపడతారని చెప్పారు. టిడిపి వస్తేతప్పకుండా దళితుల భూములు దళితులకే చందే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు ఈ సమావేశంలో స్వర్ణ సుబ్బరాయుడు స్వర్ణ సుకుమారు స్వర్ణ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ రావు,లక్ష్మీ నారాయణల తల్లి మృతి

### కుటుంబీకులకు పలువురు నాయకుల పరామర్శ



రాజంపేట, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ మెంబెర్ మరియు పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీ నారాయణ మరియు పూర్వపు రాజంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తరిగోపుల సంజీవరావుల తల్లి తరిగోపుల సుబ్బమ్మ బుధవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.గురువారం అంత్యక్రియలు సందర్భంగా ప్రముఖ రాజకీయ నాయకులు అయిన చమర్తి జగన్ మోహన్ రాజు, ఆకేపాటి మురళి, పోలా రమణ రెడ్డి, డాక్టర్ సుధాకర్, బాపనయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సుబ్రమణ్యం నాయుడు, గన్నే సుబ్బా నరసయ్య నాయుడు, వెంకట నరసయ్య, గుగ్గిళ్ళు చంద్ర మౌళి, రమణ, నరసింహ, వెంకటేష్, కుమార్లు, న్యాయవాదులు రఘునాథ్ రెడ్డి, కొండూరు శరత్ కుమార్ రాజు, నాసరుద్దీన్, గురుప్రతప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గిరి చంద్ర రెడ్డి, సురేష్, కృష్ణ కుమార్, రామాంజనేయులు, రామ చంద్ర రాజు, రమేష్ నాయుడు, వెంకటేష్ చౌదరి, వెంకట సుబ్బయ్య లు మరియు లయన్స్ చంద్ర, అబ్దుల్లా, నాగేశ్వర్ రావు, రమేష్ నాయుడు, వెంకటేష్, డాక్టర్ బాలరాజు, వెంకట సుబ్బయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఓటు హక్కు ప్రజల స్వేచ్ఛ : ఎస్.ఐ

వల్లూరు మేజర్‌న్యూస్ : ప్రజల భద్రతకు పోలీసుల భరోసా గురువారం జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశిల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వల్లూరు, ఏ ఒబాయపల్లి, గంగాయపల్లి గ్రామాలలో ఎస్ ఎస్ బి ఫోర్స్ కేంద్ర బలగాల చేత సీఐ రామకృష్ణారెడ్డి, వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకటరమణ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలన్నారు, ఓటు హక్కు ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి అన్ని విధాలుగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలపడం కోసమే కార్డెన్ అండ్ సెర్చ్ తో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ అని అన్నారు, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేల్ నియోజకవర్గంలో యువతకు ప్రాధాన్యం కల్పించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు యువతకు ప్రాధాన్యత కల్పించి రాజకీయ రంగంలో యువతను ప్రోత్సహించి నేటి సమాజానికి సేవ చేసేందుకు యువతకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని బద్వేలు నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ అసెంబ్లీ పరిధిలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు పలువురు యువత ముందుకు వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కాశినాయన మండలంలోని పిట్టిగుంట గ్రామానికి చెందిన నేతి కొప్పుల శ్రీలత ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు నేనున్నానంటూ పత్రికలలో వచ్చిన విషయం తెలిసిందే. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్న శ్రీలత కుటుంబం ఇటీవల రాజకీయ పార్టీలలో యువతకు ప్రాధాన్యత ఇస్తామంటూ ఇటు వైసిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యువతకు పెద్దపీట వేస్తామంటూ పిలుపునిచ్చిన విషయం తెలుసుకున్న ఆశావహులు అధికార పార్టీలోనే కాకుండా ప్రతిపక్ష పార్టీలలో కూడా పోటీ చేసేందుకు యూత్ పోటా పోటీగా ముందుకు వస్తున్నారని,ఇటీవల బహిరంగంగా మహిళా మణులు కూడా పోటీలో మేమున్నామంటున్న విషయం అందరికీ తెలిసిందే మండలాల్లోని ప్రతి ఒక్కరి నోటా వింటూనే ఉన్నాం అయితే అధికార వైఎస్ఆర్సిపి పార్టీలో నైనా, టిడిపి లోనైనా బద్వేల్ బరిలో ఉండాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నారని పలువురు నియోజకవర్గ ప్రజలు, మేధావులు పేర్కొంటున్నరు. ఈ సందర్భంగా కొందరు రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో మాకు ఓసి ,యస్ సీ కులాలలో బందు ఘనం అధికంగా ఉన్న దని సామాజిక వర్గానికి చెందిన వారైనందున అధికార, ప్రతిపక్ష పార్టీలు తమకు అవకాశం,, కల్పిస్తే విజయం సాధిస్తామని కొందరు ఆశాభావం వ్యక్తంచేస్తు .పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిసినా ఎందుకో పట్టించుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. నియోజకవర్గంలోని కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామంలో జన్మించి రెడ్డి సామాజిక వర్గంలో వివాహం చేసుకొని భార్యాభర్తలు తిరుపతిలో ఉద్యోగరీత్యా ఉంటున్నారు వారు,బద్వేలు .నియోజకవర్గంలో 90 వేల వరకు ఓటు బ్యాంక్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. శ్రీలత భర్త శివారెడ్డికి అన్ని మండలాల్లో బంధువులు స్నేహితులు ఉండడంతో పోటీలో నిలవాలని ముందుకు వస్తున్నారని తెలిసి అధికార పార్టీలో కానీ అవకాశం కలిపిస్తే, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తారని యువత తమ ఆలోచన విధానాన్ని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారి బంధువులు స్నేహితులు తమ ఓటు వేసి ఆదరించాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు . రాజకీయ పార్టీలు యువతకు ప్రాధాన్యం కల్పించాలని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అడవులే మన సంపద వాటిని రక్షించుకుందాం



సంబేపల్లి-మేజర్‌న్యూస్: అడవులే మనమానవులకు ఎంతో ఉపయోగపడే ఆర్థిక సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అడవుల సంరక్షణ పై గురువారం పాఠశాలలో విద్యార్థులకు అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అడవులు పక్షులు, జంతువులకు నివాసాలు మాత్రమే కాకుండా అవి సమీపంలో నివసించే ప్రజలకు జీవనాధారంగా కూడా ఉపయోగ పడుతున్నా యన్నారు. అడవులు ఎక్కువగా ఉంటే వర్షాలు విస్తారంగా కురుస్తాయన్నారు. మానవులు బతకడానికి అవసరమైన ఆక్సిజన్ అడవుల నుంచి ఉచితంగా లభిస్తుం దన్నారు. అడవులను నరికి వేయడం వలన భూగోళం వేడెక్కుతుం దన్నారు. అడవుల వలన కలిగే ప్రయోజనాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించా లన్నారు . అడవుల సంరక్షణ పై నిర్వ హించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, రవి శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో భూపేష్ రెడ్డిని గెలిపించండి: తల్లి సరస్వతమ్మ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అయిన తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భూపేసిరెడ్డి తల్లి సరస్వతమ్మ ఓటర్లను కోరారు గురువారం నియోజక వర్గ పరిధిలోని పెద్ద ముడియం మండలం నెమ్మలదిన్నె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ,భార్య జ్యోతమ్మ, చెల్లెలు ప్రశాంతమ్మ. ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరిని నట్టేట ముంచారని ప్రజలను కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఆరాటపడుతుందని తెలిపారు మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పద కాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటు లోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశ పెట్టా రన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను మోసం చేశా రన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవి, లక్ష్మీ దేవమ్మ, ప్రసన్న, మునెమ్మ, శివ నాగమ్మ,వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవి దస్తగిరమ్మ, పద్మావతి, బైతున్ , రమణమ్మ, వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, ఫక్రుద్దీన్, పుల్లయ్య,సెట్రాక్, శివారెడ్డి, చిన్నపరెడ్డి, శివరామిరెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీరాముడు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘునాథరెడ్డి, మస్తాన్, రామ గోవిందు, వెంకట శివారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రామలింగారెడ్డి, పురుషోత్తం రెడ్డి సూరిబాబు, శివరామిరెడ్డి, బాబు అన్న, శ్రీనివాస్ రెడ్డి, వల్లి, తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పిల్లలను క్రమం తప్పకుండా స్కూల్‌కు పంపండి

## - ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ తిరుపతి రెడ్డి




వేంపల్లె మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా స్కూల్‌కు పంపిచేందుకు శ్రద్ధ చూపాల్సిన భాధ్యత ఉందని ట్రిపుల్ ఐటి ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ తిరుపతిరెడ్డి కోరారు. గురువారం కుమ్మరాంపల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీలో లిటరసీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే విధ్యార్థులకు, తల్లిదండ్రులకు విద్య పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని, ప్రతి ఒక్కరూ విద్య పట్ల శ్రద్ధ చూపి, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ ఇందు మతి ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లు నందిపల్లి గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించారు.

# 23 నుండి శ్రీ ఆదిభైరవేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



గాలివీడు మేజర్‌న్యూస్: మండలం లోని పందికుంట గ్రామం దేవరపల్లె లో 23 వ తేదీ శనివారం నుండి 25 సోమవారం వరకు నూత నంగా నిర్మించిన ఆలయం నందు పున:నిర్మాణం గావించిన శ్రీ ఆది భైరవేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము జరుగునని ఆలయ ఇలు కాపులు తెలిపారు. శనివారం ఉదయం నుండి గణపతి పూజ, దీపారాధన, పూన్య హవాచనము, ఆచార్య రుత్వికరణం పంచిగవ్యము, తీర్ద సంగ్రహణ, కలశ స్థాపన, యాగశాల ప్రవేశం తీర్ద, అంకురారోపణ ప్రతిష్టాపన, మహా గణపతి హెూమము, నైవేద్యం,తీర్ణ ప్రసాదం కార్య క్రమాలు. 24 ఆదివారం ఉదయం నుంచి ప్రాత:కాల పూజలు,వేద పారా యణం, యంత్రమూల మూర్తులకు మహాన్యాన పూర్వక రుద్రాబి షేకములు, నవగ్రహ పోమాలు, సుదర్శన హెూమాలు గ్రామోత్సవం, పవిత్ర మైన ధ్వజ స్తంబ ప్రతిష్ట, 25 సోమవారం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట ప్రాణప్రతిష్ట అలంకారం, జ్వాలా దర్శనం,దర్చదర్శనం, గోదర్శనం, భక్త జనదర్శనం, తీర్ణ ప్రసాద వినియోగం, అన్నదానం కార్యక్రమాలు జరుగు నని భక్తులందరూ విగ్రహప్రతిష్ణ కార్య క్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఇలు కాపులు తెలిపారు.

# మల్లూరు అమ్మ పాలేటమ్మ జాతర్లకు బందోబస్తు : సీఐ తులసీరామ్.

చిన్నమండెం మేజర్ న్యూస్: చిన్నమండెం మండలంలో మార్చి 25వ తేదీన మల్లూరు అమ జాతర మార్చి 27వ తేదీన పాలేటమ్మ జాతర జరుగుతున్న సందర్భంగా రాయచోటి రూరల్ సిఐ తులసీరామ్ రెండు జాతర్లకు బందోబస్తు మరియు చాందిని బండ్లు గుడి చుట్టూ తిరిగే ప్లానింగ్ను చిన్నమండెం ఎస్సై రమేష్ బాబు ఇరువురు కలిసి రెండు జాతులను పరిశీలన చేశారు అదే సందర్భంగా చాందిని బండ్లు కట్టు వారు చిన్నమండెం పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకోవాలని వారు కోరారు. చాందిని బండ్లు పరిమితి మించ కట్టరాదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.. రానున్న మల్లూరు అమ్మ జాతర మరియు పాలేటమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లను ప్రణాళిక వేస్తున్న రాయచోటి గ్రామీణ సీఐ ఎం తులసి రామ్ మరియు ఎస్సై చిన్నమండెం

# కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్..సీఐ ఎన్.శేఖర్



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి నిద్దతులను మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ ఎన్.శేఖర్ ఎస్ఐ లు వెంకటేష్, రవి కుమార్ గురువారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదన పల్లి మండలం చికిల బైలుకు చెందిన నరసింహులు కుమారుడు మండెం నవీన్ (29), గంగరాజు కుమారుడు నాగినేని శ్రీనివాసులు (30) కర్ణా టక రాష్ట్రం నుంచి 7 కేసుల కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనంలో తీసు కొని చీకల బైలుకు వస్తున్నట్లు మందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే చీకలబైలు సరిహద్దు చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బైక్ లో వస్తున్న మద్యం తరలిస్తున్న నిందితులు మేడిపల్లి అడవి మార్గంలో వెళుతు పట్టుబడ్డారని చెప్పారు. పట్టు బడిన వారి నుంచి కర్ణాటక మద్యం సీజ్ చేసి వారిని మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనం తరం అక్రమ మద్యం తరలింపు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసామని సీఐ తెలిపారు.

# పొత్తులతో వైసిపిని చిత్తు చేయాలి

## సమైక్యంగా పోరాడితేనే విజయం

## పుల్లంపేటలో మూడు పార్టీ నాయకులకు సమావేశం




పుల్లంపేట, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన బిజెపి పొత్తుతో వైసిపిని చిత్తు చేయాలని, సమైక్యంగా ముందుకు వెళ్తేనే విజయం సాధ్యమవుతుందని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తెలియజేశారు. గురువారం పుల్లంపేట జనసేన పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరు పోటీ చేసిన కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించేలా కృషి చేయాలని, మూడు పార్టీల్లో ఉమ్మడిగా పని చేస్తే వైసిపి చిత్తవడము ఖాయమని, శుక్రవారం నుండి నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని మూడు పార్టీల నాయకులను కలిసి ఐక్యంగా పోరాడేలా కృషి చేస్తామని వారు తెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు మరియు ఎన్ఆర్ఐ కువైట్ నాయకులు పాల్గొన్నారు

# ప్రేమ విఫలమై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య



లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డి పల్లి మండలంలోని బ్రాహ్మణ యర్రగుడి గ్రామం, కాపుపల్లె కు చెందిన మహేష్ (22) సంవత్సరాలు ప్రేమ విఫలమై అయిందని మనుస్థాపకు గురై ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి బంధువులు తెలిపారు. స్థానికులు బంధువులు హుటాహుటిన లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో, పోలీసులు కేసు నమోదు చేసి మరియత్తు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మహేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగిస్తున్నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు .